# నీలగిరి వార్త

neelagirivartha@gmail.com

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 06 ఆదివారం, సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :288 పేజీలు 12 వెల : 5/-


## పోలీస్ ఎన్నికల్లో ఆర్మూర్ సిబ్బందికి కీలక పదవులు

**(నీలగిరి వార్త)ఆర్మూర్, న్యూస్ సెప్టెంబర్ 0 2:**

నిజామాబాద్ జిల్లా పోలీసు ఎన్నికల్లో ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి కీలక పదవులు దక్కాయి. ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎర్రపాటి శ్రీనివాస్ జిల్లా ప్రెసిడెంట్‌గా, ఎస్సై యాసిర్ అరాఫత్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఆర్మూర్ ఏసీపీ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీజ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్తో పాటు ఆర్మూర్ డివిజన్ పోలీస్ సిబ్బంది అభినందించారు. వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, తమ పదవుల్లో సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.జిల్లా పోలీసు ఎన్నికల్లో ఆర్మూర్ సిబ్బందికి ప్రాధాన్యత కలిగిన పదవులు లభించడం పట్ల పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



## రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా?: రఘునందన్ రావు

- సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ బాధితుల సమావేశం
- 12 ఏళ్ల కిందటి కాలనీని 22ఏ లో చేర్చారన్న రఘునందన్ రావు
- ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్

రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమా వేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబి తాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బాధితుల పక్షాన పోరాడతానని హామీ ఇచ్చారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు.కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

- రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్
- 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్
- మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు.

# విద్యాశాఖలో కీలక మార్పులు...

## - టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ



విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.

## సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం...

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ



కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## యూపీలో మసీదు కూల్చివేత..

### తెల్లవారుజామున చర్యపై అసదుద్దీన్ ఒవైసీ, అఖిలేశ్ ఫైర్

- యూపీలోని సహారన్‌పూర్‌లో అక్రమ నిర్మాణమంటూ మసీదు కూల్చివేత
- తెల్లవారుజామున ఐదు గంటలకే చర్యలు చేపట్టడంపై చెలరేగిన వివాదం
- యోగి ప్రభుత్వ తీరుపై ఒవైసీ, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ తీవ్ర విమర్శలు
- హైకోర్టుకు వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ చర్యలని ప్రతిపక్షాల ఆరోపణ
- ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామన్న అధికారులు, శాంతికి విజ్ఞప్తి

ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న మసీదును అధికారులు కూల్చివేయడం రాజకీయ ప్రకంపనలకు దారితీసింది. శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఈ చర్య చేపట్టడంపై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని వారు ఆరోపించారు.




## ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు: బండి సంజయ్

- ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్
- ఉపాధ్యాయులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన
- ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శు భాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు.

## కొండా సురేఖ స్థానంలో ఎవరు?..

### కేబినెట్ విస్తరణపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

- కేబినెట్ విస్తరణపై మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- ఢిల్లీ పర్యటనలో విస్తరణపై చర్చ జరగలేదన్న పీసీసీ చీఫ్
- కొండా సురేఖ బర్తరఫ్ ఏఐసీసీ నిర్ణయమని స్పష్టీకరణ
- కేబినెట్ విస్తరణకు హైకమాండ్ నుంచి సమాచారం లేదని వెల్లడి
- విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం నిర్ణయమన్న మహేశ్

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించిన నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం కేబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రివర్గ విస్తరణ అంశం ప్రస్తావనకు రాలేదన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపైనే అధిష్ఠానంతో చర్చ జరిగిందని తెలిపారు.



## కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది:

- 22ఏ నిషేధిత భూముల జాబితాపై రాంచందర్ రావు విమర్శలు
- ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమిపాలైందని ఆరోపణ
- రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య



సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు.

# నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.**

**జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని నిమజ్జన ప్రదేశాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉర్సుగుట్ట చెరువు, బంధం చెరువు, నిమజ్జన పాయింట్లను ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులను పరిశీలించి, అవసరమైన చోట్ల రోడ్డు మరమ్మతులు, గుంతల పూడ్చివేత, రహదారుల చదును, లైటింగ్, చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత వంటి పనులను వెంటనే పూర్తి చేసి ఈనెల 14వ తేదీలోగా సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన సమయంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నిమజ్జన ప్రదేశాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, నిమజ్జనానికి ముందు అనంతరం పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వెంకన్న స్పష్టం చేశారు.



నిమజ్జన ప్రదేశాలకు సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని, నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సాఫీగా జరిగేలా నగరపాలక సంస్థ పరిధిలోని సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా భక్తులు నిమజ్జన ప్రదేశాలకు చేరుకునే సమయంలో, తిరిగి వెళ్లే సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు, భక్తుల సౌకర్యం నగర పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లన్నీ సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, సంతోష్ బాబు, రవికుమార్, మాధవి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ నోటీసుల ఆరోపణల పై ఖండన

**ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో నోటీసుల జారీ పై వివరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర ఎన్నికల సంఘం (ECI) మార్గదర్శకాల ప్రకారమే SIR (Special Intensive Revision) ప్రక్రియ వేగవంతంగా పారదర్శకంగా సాగుతోంది. స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నట్లుగా ఓటర్లను ఇబ్బంది పెట్టడం ఈ నోటీసుల ఉద్దేశం కాదు. స్పష్టత వాస్తవాలు మ్యాపింగ్ లేకపోవడం పాత SIR (2002--2004) ఓటర్ల జాబితా రికార్డులతో ప్రసిద్ధ డేటాబేస్ మ్యాచ్ కాకపోవడం వల్ల, ఓటరు పౌరసత్వం/అర్హత నిరూపణకు గాను మార్గదర్శకాల ప్రకారమే నోటీసులు జారీ చేయడం జరుగుతోంది. పేర్ల వ్యత్యాసాలు ఓటరు పేరు, ఇంటిపేరు లేదా వయస్సు నమోదులో సాంకేతిక లోపాలు/తేడాలు ఉన్న సందర్భాల్లో వాటిని సరిదిద్దేందుకే (Discrepancy Correction) నోటీసులు ఇస్తున్నాము. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రక్రియలో ఎటువంటి అయోమయం, పొరపాట్లు జరగకుండా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద ఐఏఎస్ స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. అందులో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, క్షేత్రస్థాయి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారమే నోటీసులు బిఎల్ఓ (BLO) లు ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టడం లేదు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటించడం ప్రతి ఓటరు బాధ్యత సులభమైన ప్రక్రియ సుదూర ప్రాంతాల్లో ఉండేవారు లేదా తాత్కాలికంగా వేరే ప్రాంతంలో ఉన్నవారు ఆందోళన చెందాల్సిన పనిలేదు. వారి కుటుంబసభ్యుల ద్వారా కానీ, ఆన్‌లైన్/పత్రాల సమర్పణ ద్వారా గానీ సరిచేసుకునే వెసులుబాటు కమిషన్ కల్పించింది. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడానికే ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నాము. ఓటర్లందరూ తమ వద్ద ఉన్న సరైన పత్రాలను సమర్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# స్థలాల సాధనే లక్ష్యం...పాదయాత్ర ఆరంభమే

**పాదయాత్ర ముగింపు సభలో ఫెడరేషన్ రాష్ట్ర నేతలు రఘు, రాజశేఖర్**

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు**

**కాంగ్రెస్ నేతలు నూతి, పువ్వాళ్ల**

**జర్నలిస్టుల ప్రతీ పోరాటానికీ మద్దతు**

**వామపక్షాల నేతలు నున్నా, బాబు, పుల్లయ్య, మధు**

**టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రకు ప్రజాసంఘాలు, పార్టీల సంఘీభావం**

**భవిష్యత్తు పోరాటాలకు తోడుంటామని హామీ**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5:**

ఇండ్ల స్థలాల సాధనలో పాదయాత్ర ఆరంభం మాత్రమేనని... అవి సాధించేవరకూ ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగే రఘు, బి. రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటానికి అండగా నిలవాల్సిన మిగిలిన జర్నలిస్టు సంఘాలు వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నెల 22వ తేదీ నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో కొనసాగింది. అనంతరం ఎస్ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన ముగింపు సభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా నేతలు ప్రసంగించారు. ముందుగా ఇటీవల ఆకస్మిక మృతి చెందిన జర్నలిస్టులు కూరాకుల గోపి, సత్యానందం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొనసాగిన సభలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ప్రసంగించారు. జర్నలిస్టులే జర్నలిస్టుల గొంతును నొక్కే యత్నం: టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులే జర్నలిస్టుల గొంతును నొక్కే చర్యలను ఇప్పటికైనా విరమించుకోవాలని... ఇండ్ల స్థలాలు జర్నలిస్టుల చిరకాల వాంఛ అని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగే రఘు, బి. రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు ముందుకు వచ్చిన వివిధ యూనియన్ ల జర్నలిస్టులను అడ్డుకునే చర్యలు సహేతుకం కాదన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఎటువంటి పోరాటానికైనా వెనుకాడేది లేదన్నారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకూ పూనుకుంటామని హెచ్చరించారు. ఏ కోటాలో ఏ ప్రాతిపదికనైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకూ వెన్నుదన్నుగా నిలవాల్సిందిగా కోరారు. పాదయాత్ర అంటే పాదాలమీద నడిచే యాత్ర కాదని... ప్రాణం పెట్టి నడిచే యాత్ర అని పేర్కొన్నారు. మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : కాంగ్రెస్ నేతలు జిల్లా మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకు వెళ్లి ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో ఏ రాజకీయ పార్టీకి అభ్యంతరాలు లేవని, అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయన్నారు. అయినప్పటికీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ఏర్పడుతున్న అవరోధాలను అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జర్నలిస్టుల ప్రతి పోరాటానికీ మద్దతు వామపక్షాలు, ప్రజాసంఘాలు నేతలు జర్నలిస్టుల ప్రతి పోరాటానికీ తమ మద్దతు ఉంటుందని వామపక్షాల నేతలు సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు ఎర్ర బాబు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత సీవై పుల్లయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మధు, సామాజిక తెలంగాణ నాయకులు డాక్టర్ కేవీ కృష్ణారావు, బీఎస్పీ నాయకులు ఉపేందర్ సాహు, ముస్లిం లీగ్ నాయకులు బాజీబాబా, తెలంగాణ మైనార్టీ ఉద్యోగుల సంఘం నాయకులు అస్లాంఖాన్, ప్రకటించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పాదయాత్ర చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలను అభినందించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన ప్రతి ఆందోళనకూ అండగా ఉన్నామని, భవిష్యత్తులో చేపట్టే ఆందోళనలకూ మద్దతుగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాలు స్పందించి చట్టబద్ధంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఎర్ర జెండాలు పాతైనా స్థలాలు ఇప్పిస్తామన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రకు అడుగడుగునా సంఘీభావం సభకు ముందు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. టీఆర్ఎస్, బీఎస్ఎఫ్ ఐ నేతలు మద్దతు ప్రకటించారు. పాదయాత్రలో భాగంగా ఖమ్మం అర్బన్, రూరల్, రఘునాథపాలెం తహశీల్దారు లకు వినతిపత్రాలు సమర్పించారు. వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కాల్వొడ్డు, మయూరి సెంటర్, వైరా రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రఘునాథపాలెం తహశీల్దారు కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా సాగిన పాదయాత్ర బృందాన్ని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, వ్యవస్థాపక అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు నలుబోల మధుశ్రీ, సీహెచ్ బాలకృష్ణ, చక్రవర్తి, యాకేష్, జానీపాష, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఫయాజ్, గణేష్, శరత్, గోపీ, రాంబాబు, అర్షద్, కర్ణ, లక్ష్మారెడ్డి, మోహన్ రావు,, భవాని, వేణు, గంగాధర్, జి. వెంకటేశ్వర్లు, కిరణ్, పవన్, వెంకటేశ్, అంజయ్య, జావీద్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.







# వాసవిక్లబ్ సెంట్రల్ వారిచే ఉపాధ్యాయులకు సన్మానం

**వరంగల్ బబ్యూరో, నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్ వారు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు వి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని సమాజంలో ఎవరినైనా తయారు చేసేది ఉపాధ్యాయులేనని అలాంటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం చాలా గొప్ప అవకాశం అని ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి సెంట్రల్ ఉపాధ్యక్షులు దివ్వెల పూర్ణచందర్, వి.మల్లికార్జున్, వి.నూతన్, జోనల్ చైర్మన్ ఎ.కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుపూజోత్సవం సందర్భంగా చదువు నేర్పిన గురువులను సన్మానించిన.

**కాలనీల ప్రెసిడెంట్ బిజెపి వరంగల్ జిల్లా ఓబీసీ నాయకులు కర్నె రవీందర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తనకు స్టేషన్ నెక్కొండ హైస్కూల్లో విద్య చెప్పిన గురువులకు కాలనీల అధ్యక్షుడు బిజెపి వరంగల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్ తెలుగు టీచర్ రాజమౌళి కి పూలదండ వేసి శాలువతో సత్కరించారు అట్లాగే మ్యాథమెటిక్స్ టీచర్ సాంబారి రాజశేఖర్ టీచర్ కి పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి గురువే మార్గదర్శకమని గురువుల సేవలను వెలకట్టలేమని గురువు లేని సమాజాన్ని ఊహించలేము అని గురువు మార్గదర్శకంలో నడుచుకుంటే జీవితంలో మంచి ఫలితాలు సాధించవచ్చు భావితరాలకు ఆయన మార్గదిన్దేశం చేశారు.





# ఖని సింగరేణి ఏరియా అస్పత్రిలో డయాలసిస్ బెడ్స్ పెంచాలి

**సింగరేణి సీఎంఓ కి వినతిపత్రం అందజేసిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు**

**నీలగిరి వార్త , గోదావరిఖని:**

గోదావరిఖని ఏరియా అస్పత్రిలో రోగులకు సరిపడే డయాలసిస్ యూనిట్లు సరిపోక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణి అస్పత్రికి శనివారం రోజున సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ వచ్చిన సందర్బంగా స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక అధ్యక్షులు లిఅయిత శివ గౌరవ అధ్యక్షులు మద్దెల దినేష్ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గోదావరిఖని, భూపాలపల్లిలో మాత్రమే డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, 8వ కాలని, సెంటినరి కాలనీ ల నుండి ప్రతిరోజూ వందలాది కిడ్నీ పేషెంట్లు వస్తున్నా, ఉన్న 5 మిషన్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలు తరచూ రిపేర్ కావడం వల్ల పేషెంట్లు అనేక అవస్థలు పడుతున్నారని సి ఎం ఓ దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల కిడ్నీ వ్యాధులకు గురవుతున్న కార్మికులకు వారి కుటుంభ సభ్యులకు సరైన నాణ్యతమైన వైద్యం అందించడం యాజమాన్య బాధ్యత అని పేర్కొన్నారు. గుండె జబ్బులకు ట్రీట్మెంట్ ఇవ్వొచ్చు కానీ డయాలసిస్ చేయించుకోకపోతే కిడ్నీ పేషెంట్లు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అర్జీ -1 లోని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ బెడ్స్ మరియు మిషన్ల సంఖ్యను 10 వరకు పెంచాలని, 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పాత డయాలసిస్ యంత్రాలను వెంటనే మార్చాలని, సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులు, డి.ఎం.ఎఫ్.టి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా సింగరేణి కార్మికుల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టాలని కోరామన్నారు. సింగరేణి లో 40 ఏళ్ళుగా రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు కోట్లాది లాభాలు తెచ్చిన కార్మికుల ఆరోగ్యాలని నిర్లక్ష్యం చేయవద్దని, త్వరితగతంగా కార్మికుల, ఒ కుటుంభ సభ్యుల సౌకర్యర్థం కొరకు నూతన డయాలిసిస్ యంత్రాలను అమర్చాలని కార్మికుల ప్రాణాలు కాపాడాలని కొరమన్నారు. అనంతరం సీఎంఓ మాట్లాడుతూ త్వరలో నూతన డయాలిసిస్ యంత్రాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**లయన్ సెక్రటరీ చిలుకూరి కాశీనాథ్ వసుదల దంపతుల కుమారుడు**

**కార్తికేయ జన్మదిన పురస్కరించుకొని అల్పాహారం పంపిణీ**

**పేదవారి ఆకలి తీరుస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ**

**లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ను అభినందిస్తున్న పట్టణ ప్రజలు**

దేవరకొండ నీలగిరి వార్త

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే మిన్న అయినా సేవా మరొకటి లేదని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ట్రెజరర్ చిలుకూరి కాశీనాథ్ వసుధ దంపతుల కుమారుడు చిలుకూరి కార్తికేయ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణముందు హంగర్ రిలీఫ్ లో భాగంగా300 మందికి ఉచితంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి కార్తికేయను ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రి వద్ద రోగులతో పాటు అటెండర్స్కు ఉదయం అల్పాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యుల జన్మదినాలు శుభకార్యాల రోజున వందలాదిమందికి అల్పాహారాన్ని అందిస్తున్నామని వీటిని చూసిన పట్టణ ప్రజలు సైతం ముందుకు వచ్చి వారి వారి కుటుంబ సభ్యుల జన్మదిన పేదల కోసం ఉచితంగా అల్పాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అన్నదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ లయన్ గుద్దేటి జంగయ్య, ప్రధాన కార్యదర్శి లయన్ కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, ట్రెజరర్ చిలుకూరి కాశీనాథ్, జోన్ చైర్మన్ గాజుల ఉష రాణి రాజేష్, లయన్స్ లకుమారపు మల్లయ్య,






నీల బుచ్చయ్య, వనం శ్రీనివాసులు,అవిరినేని వెంకటేశ్వరరావు, జెల్ల భాస్కర్ , అలుగువెల్లి జైపాల్ రెడ్డి, సముద్రాల ఆనంద్ ,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా కసనబోయిన లింగమ్మ ఏకగ్రీవం

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 6

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్ష ఎన్నిక చేయడం జరిగింది మద్దిరాల మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ ల కమిటీ సమావేశం నిర్వహించారు రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బందు యాకయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగినది సమావేశంలో మద్దిరాల గ్రామ ఉప సర్పంచ్ కసనబోయిన లింగమ్మ ను మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన అధ్యక్షురాలికి నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు మాట్లాడుతూ ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారం గ్రామాల అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు నాపై ఎంతో నమ్మకంతో ఎన్నిక కు సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చౌళ్ళతండ ఉప సర్పంచ్ బానోతు విజయలక్ష్మి కుంటపల్లి జటోతు రవి కుక్కడం వల్లపు మునేందర్ గుమ్మడవెల్లి గడ్డం ముత్తయ్య రామచంద్రపురం సువర్ణ పోలుమల్ల చల్ల హేమ గుట్టకింద తండా కుర్ర రమేష్ తోపాటు వివిధ గ్రామాల ఉప సర్పంచులు పాల్గొన్నారు.



# ఉట్లను లాగిన ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు సోదరి పగిడిమర్రి రాధా రాణి

**ఉట్ల ను కొట్టిన యాదవ సోదరులు అభినందించిన పగిడిమర్రిరాధా రాణి**

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం (పెద్దరామాలయం) యాదవ సోదరులచే ఉట్ల పండుగ శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద రామాలయం ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు వారి సోదరి పగిడిమర్రి రాధా రాణి వుట్లను లాగగా యాదవ సోదరులు ఉత్సాహంగా పోటీపడి ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా పట్టణ ప్రజలు హాజరై సంబరాలను తిలకించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగేటువంటి ఉట్ల పండుగ ఈ ఏడాది సైతం ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగింది. రామాలయం నుండి శవా భాజా బదస్త్రీలతో ఉట్ల వేదికకు తీసుకురాక ధర్మకర్తలు, యాదవ సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన ఉట్ల రెండు గంటలకు పైగా కొనసాగగా ఒక్కరంటే ఒకరు పోటీపడి ఉట్ల ను కొడుతూ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఉట్ల కొట్టిన యాదవ సోదరులను ఆలయ ధర్మకర్తలు లయన్స్ క్లబ్ దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు నిర్వహించి ఉట్ల కొట్టే సాంప్రదాయం అనేక సంవత్సరాలుగా కొనసాగుతుందని తెలిపారు. వారి వారి కుటుంబ వారసులు ఉట్లను కొడుతూ ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం బూరెలు లాగే కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగింది. యువత వంటి స్తంభం పైకి ఒకరిపై ఒకరు చేరుకొని చివరగా ఒంటి స్తంభం పై ఉన్న బూరెలను లాగడం చూపర్లను ఎంతో ఆకట్టుకుంది. భక్తులు పట్టణ ప్రజలు కేరింతల మధ్య సాగినాయి ఉట్ల సంబరాలు మరింత సాంప్రదాయం తో పాటు ఉత్సాహంగా కొనసాగింది .ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, నక్క వెంకటేష్ యాదవ్ నేతాల వెంకటేశ్ యాదవ్, రాధా రాణి, వార్డు కౌన్సిలర్ పులిజాల భవాని





జానీ, పులిజాల శ్రీనివాసులు, పగిడిమర్రి రాధా రాణి, చెరిపెల్లి జయలక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య ,ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ఉషారాణి, సంగిశెట్టి జ్యోత్స్న, సన్నీ హనుమంతు సాయి చంద్ర గౌడ్, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రతే లక్ష్యం.. ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు

**బీఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్**

చందంపేట నీలగిరి వార్త




మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు.క్యాంప్‌ను చందంపేట మండల పీ ఏ సి ఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులను వడ్త్య రమేష్ శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూమహిళలు క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి, సకాలంలో చికిత్స పొందేలా అవగాహన కల్పించడమే ఈ ఉచిత వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మదర్ తెరిసా సేవలు ఆదర్శప్రాయం

**పేదలకు సేవ చేయడమే మదర్ తెరిసాకు ఇచ్చే నిజమైన నివాళి**

**ఘనంగా సెయింట్ మదర్ తెరిసా 29వ వర్ధంతి....**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05

మునగాల:సమాజంలో అణగారిన వర్గాలు, నిరుపేదలకు మదర్ తెరిసా అందించిన సేవలు ఆదర్శప్రాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెయింట్ మదర్ తెరిసా 29వ వర్ధంతి వేడుకలను శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. వి. ఏసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామారావు ముఖ్య అతిథిగా హాజరై, మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.?అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే జీవితాన్ని ప్రభువుకు అంకితం చేసిన తెరిసా, అనాథలు, కుష్టు బాధితులు, నిరాశ్రయులను అక్కున చేర్చుకుని మానవతా దృక్పథంతో సేవలు అందించారని కొనియాడారు. ఆమె చూపిన ప్రేమ, దయ, కరుణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. సమాజంలోని పేదలకు అందరూ తమవంతు సాయం అందించడమే తెరిసాకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్, కంపాటి శీను, కుదుముల రాంబాబు, పంది తిరుపతయ్య, కంపాటి పుల్లయ్య, రూజువల్టు సాల్మన్,జగ్గు నాయక్,సీనియర్ పాస్టర్స్ సిహెచ్. లూకా కుమార్, సుందర్రావు, అసోసియేషన్ నాయకులు ప్రభుదాస్, రాజేష్, డేవిడ్ రాజారావు, సామ్యూల్, కిరణ్, శాంత వర్ధన్, ఫెలోషిప్ నాయకులు కుర్నేలీ, ఏసుబాబు, హుజూర్నగర్ డేవిడ్, గుడిబండ ఐజయ్య, సుధాకర్, జకరయ్య, మోజస్,తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**కోదాడలో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ.....**

**హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్....**

**జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్.....**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05

మునగాల:?విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వీ కోదాడ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రంగా థియేటర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులకు ఇస్తామని హామీ ఇచ్చిన ఉచిత స్కూటీలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. అలాగే నిరుద్యోగ యువత కోసం తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీమ నరేష్, నాయకులు బత్తుల ఉపేందర్, బిఆర్ఎస్వీ నాయకులు నవీన్, సతీష్, వితేష్, వంశీ, బన్నీ, సాయిలతో పాటు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రేపాల గ్రామ ఉపాధ్యాయుడు సోమపంగు రమేష్ కి రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ పురస్కార అవార్డు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05




మునగాల:ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న అర్థశాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ సోమపంగు రమేష్ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు.ఈపురస్కారాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్ లో శనివారం ఈఅవార్డును తీసుకున్నారు ఎంపికైన వారికి ప్రశంసా పత్రం, శాలువా మరియు పదివేల రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో ఈ అవార్డు ఎంపికకు అనేక ప్రమాణాలు పాటిస్తారని ఉదాహరణకు విద్యార్థులు ఉత్తీర్ణత శాతం,డిగ్రీ అనంతరం వారి విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు,వారు సాధించిన విజయాలు,అవార్డు గ్రహీత రచించిన గ్రంథాలు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పత్రికల్లో ప్రచురింపబడిన వ్యాసాలు, పెటెంట్లు కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్, కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం, స్వచ్ఛభారత్ పర్యావరణ పరిరక్షణ, చెట్లను నాటించడం మరియు ఇతర బాధ్యతలు ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అవార్డు సాధించిన డాక్టర్ రమేష్, ను రేపాల గ్రామసర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ,అభినందించారు. అలాగే మాది ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అభినందించారు,ఈసందర్భంగా అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి పేదరికంతో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని తెలియజేశారు.విద్యతోనే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలుసుకొని విద్యాభివృద్ధిలో అనేక మైలురాళ్లను అధిగమించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ సోమపంగు రమేష్ తెలియజేశారు. రమేష్ ఎంపిక పట్ల మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, విజయ రాఘవపురం ఉపసర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగాఉపాధ్యాయుల దినోత్సవంఉపాధ్యాయులకు ఘనసన్మానం

**పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దరంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం"సర్పంచ్ సుంకరి పిచ్చయ్య**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05**

మునగాల:ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయరాఘవపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను గ్రామీణ ఉద్యోగ సమాఖ్య సభ్యులు, సర్పంచ్ సుంకరి పిచ్చయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ,వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ పిచ్చయ్య పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామీణ ఉద్యోగ సమాఖ్య సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ సేవా సదన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం......**

**విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు......**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05**

మునగాల:కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్ సేవా సదన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత సీనియర్ తెలుగు పండితులు రాధాకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయ లోకానికి గర్వకారణమన్నారు. విద్యావేత్తగా, తత్వవేత్తగా, రష్యాలో భారత రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా మరియు రాష్ట్రపతిగా దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించారు. మరో విశ్రాంత ఉపాధ్యాయుడు పొనగండ్ల చిన వీరారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో పాటు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ప్రొఫెసర్ జయశంకర్ ల జీవిత చరిత్రలను పోలుస్తూ వారి విద్యా సేవలను కొనియాడారు. అనంతరం సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు రిటైర్డ్ అయిన విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ పొట్ట జగన్మోహన్ రావు,యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు భ్రమరాంబ, గులాం ఎస్దాని, జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రావు, బలే మియాతదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## న్యూ ప్రజ్ఞ హైస్కూల్ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు"

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన కరస్పాండెంట్ కాంచానీ కృష్ణమూర్తి**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05**

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా,వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలనుపెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలకు గౌరవం కల్పించడంతో పాటు, విద్యార్థుల్లో గురువుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కిరాణా దుకాణంలో రాత్రివేళ చోరీ.. మహిళా నిందితురాలు అరెస్ట్

**చోరీ సొత్తు స్వాధీనం -- కేసును ఛేదించిన సదాశివనగర్ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్రియాల్ గ్రామంలో కిరాణా దుకాణంలో రాత్రివేళ జరిగిన చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కేసులో ఒక మహిళా నిందితురాలిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు.ఫిర్యాదుదారుడు కుప్రియాల్ గ్రామానికి చెందిన చౌకి రామచంద్రం (63), తన కిరాణా దుకాణానికి తేదీ.31.08.2026న సాయంత్రం తాళం వేసి కుటుంబ కార్యక్రమం నిమిత్తం బయటకు వెళ్లారు. 03.09.2026న ఉదయం దుకాణానికి తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండటంతో పాటు దుకాణంలోని సరుకులు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు సాంకేతిక, స్థానిక సమాచారాన్ని సమన్వయం చేసుకుని దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో 05.09.2026న కుప్రియాల్ గ్రామానికి చెందిన సమాల గంగామణి ఏ మానెవ్వ (42) అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో ఆమె కిరాణా దుకాణం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి చక్కెర, సబ్బులు, డిటర్జెంట్లు, కొబ్బరి నూనె, కాల్గేట్, ఇతర కిరాణా సామగ్రి, నగదును చోరీ చేసినట్లు వెల్లడించింది. ఆమె చూపిన ప్రదేశం నుంచి చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు రూ.1,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తులో 05 కిలోల చక్కెర, వివిధ రకాల సబ్బులు, సంతూర్ సబ్బులు, డిటర్జెంట్లు, పారాచూట్ కొబ్బరి నూనె, కాల్గేట్, మైక్రాన్ సబ్బులు, సాఫ్ట్ టచ్ వాష్ తదితర కిరాణా సామగ్రి ఉన్నాయి.నిందితురాలిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం కామారెడ్డి గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు.ఇట్టి కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితురాలిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు పోలీస్ సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎస్పీ గారు అభినందించారు.సదాశివనగర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి: దుకాణాలు, ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.












# మండలంలో నామినేటెడ్ పోస్టులు పాత కాంగ్రెస్ నాయకులకే ఇవ్వాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పాతవారికి 80% కొత్త వారికి 20 శాతం అని తెలిపారు**

**ఒకవేళ మండలంలోని నామినేటెడ్ పోస్టులు సొంత నిర్ణయాలపై ఇస్తే మళ్లీ ధర్నాలు ర్యాలీలు రాస్తారోకాలు తప్పవు**

**నవాబుపేట మండల లోని 22 మంది సర్పంచులకు నిధులు ఇవ్వడం లేదు నవాబుపేట్ మండలంలో బి. ఎల్. ఓ గా పని చేసిన బూత్ ఏజెంట్లకు 5000 చొప్పున ప్రతి మండలాల్లో ఇచ్చారు**

**ఒక్క నవాబుపేట మండలంలో మాత్రం ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి**

**వికారాబాద్ జిల్లా సలహాదారులు మేడిపల్లి వెంకటయ్య**

**నవాబు పెట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకటరెడ్డి**

**నవాబు పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు. కొండల్ యాదవ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

నవాబుపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అభివృద్ధి గురించి చర్చించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. వారు మాట్లాడుతూ.గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను విస్మరించి, ఎన్నికల సమయంలో కార్యకర్తలు, నాయకులను ఉపయోగించుకుని అనంతరం పక్కన పెట్టడం సరికాదని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ముందుగా మండల స్థాయి పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. మండల అధ్యక్ష పదవి, పీఏసీఎస్ వంటి ముఖ్యమైన పదవులను పార్టీని నమ్ముకుని నిరంతరం పనిచేసిన సీనియర్ నాయకులకు ఇవ్వాలని అన్నారు. పార్టీలు మారుతూ వచ్చిన వారికి కేవలం వ్యక్తిగత అనుచరులనే కారణంతో పదవులు కట్టబెట్టడం సరికాదని విమర్శించారు.పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించకపోతే మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ మారిన వారికి పదవులు కట్టబెడితే తమ వర్గానికి చెందిన 22 గ్రామాల సర్పంచులతో కలిసి మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతామని పేర్కొన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న గ్రామాల సర్పంచులకు మాత్రమే నిధులు కేటాయిస్తూ, మిగతా గ్రామాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులు దాన నర్సిములు, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, ముబారక్ పూర్ గ్రామ సర్పంచ్ జామ జయయ్య,మండల యూత్ ప్రెసిడెంట్ తలారి శేఖర్, ఘనపురం ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్,ఉపసర్పంచ్ మల్లేశం,బాల్ రాజ్,నాయకులు లక్ష్మణ్,దశరథ్,అంజయ్య,ప్రభాకర్,భాగయ్య,సంజీవ్ రెడ్డి,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.












# కదం తొక్కిన జెన్ జీ.. స్తంభించిన తాండూరు ఇందిరా చౌక్!

**- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్వీ సమరభేరి.**

**తాండూరు, సెప్టెంబర్ 5 :**

తాండూరు రాజకీయ వేదికగా యువత మరోసారి తన సత్తా చాటింది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను ప్రశ్నిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు యువత భారీగా తరలిరావడంతో ఇందిరా చౌక్ జనసం ద్రంగా మారింది. ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలు, యువత సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ నాయకులు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని, గత ఎన్నికలలో విద్యార్థులకు



ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,యువతను అణచివేయాలని చూస్తే ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ పీఠాన్ని కదిలించడం పెద్ద లెక్క



కాదు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. యువతలో తగ్గని పైలట్ క్రేజ్! ఆందోళన కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, పైలట్ రోహిత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేయడం, అభిమాన నాయకునితో సెల్ఫీలకు పోటీ పడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమం ను ఆరంభించారు. తధనంతరం ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఉపాధ్యాయ వృత్తి కి అందించిన సేవలను గురించి వివరించారు. తర్వాత విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. మరియు గురువులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే . వనజ, సభ్యులు ప్రియాంక అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# దొడ్డు బియ్యానికి చెక్.. పేదల పళ్లెంలో సన్న బియ్యం!

**దొడ్డు బియ్యం తినలేకపోయాం .. సన్న బియ్యంతో కడుపునిండా తింటున్నాం !" --- లబ్ధిదారులు**

**పేదల ముఖాల్లో చిరునవ్వే ప్రజా పాలనకు నిదర్శనం: ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్కీగౌడ్**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 5):**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న తీరును ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ మధు యాష్కీగౌడ్ పరిశీలించారు. వనస్థలిపురంలోని రేషన్ షాపులను సందర్శించిన ఆయన.. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సన్న బియ్యం పంపిణీపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయి అని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు వచ్చాయా అని అడిగారు. రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా దొడ్డు బియ్యంతో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం అందించడం ఎంతో మేలు చేసిందని ఆనందం వ్యక్తం చేశారు." ప్రతినెల సన్న బియ్యం కోసం ఎదురుచూస్తాం. నాణ్యమైన బియ్యం అందుతుండటంతో మా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి" అంటూ లబ్ధిదారులు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇచ్చారని.. మా పిల్లల పేర్లు గత 10ఏళ్లలో చేర్చకపోవడంతో ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ పిల్లల పేర్లను రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు, కొత్తగా రేషన్ కార్డు ఇవ్వడం మాకు సంతోషంగా ఉందన్నారు. గతంలో దొడ్డు బియ్యం వల్ల ఎప్పుడైనా సన్నబియ్యం తినాలి అంటే కిలో 50 -60 రూపాయలు కపెట్టి కొనుక్కునే పరిస్థితుల్లో ఇబ్బందులు పడేవారుమన్నారు. అనంతరం మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ.. సోనియా గాంధీ ఆశీర్వాదం, రాహుల్‌గాంధీ అండదండలు, తెలంగాణ ప్రజల దీవెనలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. నాయకులు, ధనవం తులు, వ్యాపారస్తులు తినే నాణ్యమైన బియ్యమే పేదల కుటుంబాలకు కూడా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయా లేదా అన్నది తెలుసుకునేందుకే రేషన్ షాపులను పరిశీలిస్తున్నామని చెప్పారు. పేదల పళ్లెంలో నాణ్యమైన అన్నం.. వారి ముఖాల్లో చిరునవ్వు --- ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మధు యాష్కీగౌడ్ అన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోయినా.. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో రూ. 3.30 కోట్ల మంది సన్న బియ్యం తింటున్నారని.. ఇది కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఉచిత కరెంట్ పై బస్తీ వాసుల హర్షం. వనస్థలిపురం డివిజన్లోని గుంటి జంగయ్య నగర్ కాలనీలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గారు పర్యటించారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచిత కరెంటు అందుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. గతంలో కరెంట్ బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడేవారమని.. రేవంత్ రెడ్డి సర్కారు మాకు ఉచితంగా కరెంటు సదుపాయం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడ కరెంటు అంతరాయం లేకుండా వస్తుందని వివరించారు. ఉచిత బస్సు ఉచిత కరెంటు సన్నబియ్యంతో సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి గారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగిస్తుందని వివరించారు. ఉచిత బస్సు, ఉచిత కరెంటు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, నగరంలో లక్ష ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు మరింతగా అండగా ఉండాలని సూచించారు. సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందిస్తున్న మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఈ సందర్భంగా సన్మానించారు. చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. క్రమంలో సీనియర్ నాయకులు కుట్ల నర్సింహా యాదవ్ గారు, మకుటం సదాశివుడు గారు, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ గారు, సత్యనారాయణ గారు, డివిజన్ అధ్యక్షులు కొల్లూరు శ్రీనాథ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ మాధవి గారు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహాధర్నాకు సంఘీభావం తెలిపిన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్

**తాండూరు, సెప్టెంబర్ 5 :**

రైతుల భూములను 22ఎ నిషేధిత జాబితా పేరుతో అక్రమంగా నమోదు చేయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నా, దీక్ష కార్యక్రమానికి బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ సంఘీభావం తెలిపారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు దీక్ష చేపట్టిన ఈ కార్యక్రమంలో యు. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతులకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరై రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రైతుల భూములపై పాలకులు పంజా విసురుతున్నారని, 22ఎ పేరుతో జరుగుతున్న భూదోపిడీని భారతీయ జనతా పార్టీ ఎంతమాత్రం సహించబోదని నాయకులు స్పష్టం చేశారు. వక్ఫ్, దేవాదాయ భూములతో పాటు రైతుల పట్టా భూములను సైతం అక్రమంగా 22ఎ నిషేధిత జాబితాలోకి చేర్చడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో అక్రమాలు, 15 శాతం కమిషన్ల దందా కొనసాగిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్లు డిమాండ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. బాధిత రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదని నాయకులు తేల్చిచెప్పారు. రైతుల హక్కుల కోసం బీజేపీ నిరంతరం అండగా నిలుస్తుందని యు. రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాల బీజేపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో పాటు మాధవరెడ్డి, బాలేశ్వర్ గుప్తా, శివరాజ్, మారుతి, కిరణ్ కేపీ, రాజ్ కృష్ణ ముదిరాజ్, రాము యాదవ్, కేశవులు, భద్రేశ్వర్, హరికృష్ణ, నరసింహ, అనూష, వీరు రాము, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలు లేవు

**ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు...!**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి.**

**నవాబుపేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు. కొండలు యాదవ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం:**

నవాబుపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో. నవపేట్ మండల. అధ్యక్షులు. సామ వెంకట్ రెడ్డి కొండల యాదవ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెయ్యి రోజుల పాలనను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లేనిపోని కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని సామ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం కొంతమంది నాయకులు పగలు బీఆర్ఎస్ కార్యక్రమాల్లో కనిపిస్తూ, రాత్రి సమయంలో ఎమ్మెల్యేతో కలిసి పనిచేస్తున్నారని విమర్శించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే ముందు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధిని చెప్పాలని అన్నారు. కుటుంబ పాలనకు ముగింపు పలికి..!! కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కావలి కొండల్ యాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుటుంబ పాలన కొనసాగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు పాలనను చేరువ చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందో ప్రజలు ఇప్పటికే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన







కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు దాన నర్సిములు, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, ముబారక్‌పూర్ సర్పంచ్ జామ జయయ్య, కంచర్ల సర్పంచ్ శ్రీనివాస్ ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, ఘనపురం ప్రసాద్, ఉపసర్పంచ్ మల్లేశం, బాల్‌రాజ్, నాయకులు లక్ష్మణ్, దశరథ్, అంజయ్య, ప్రభాకర్, సంజీవరెడ్డి, భాగయ్య, సంజీవ్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం..

**పాల్గొన్నముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి..**

**మియాపూర్ నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఎం.ఎ నగర్ కి చెందిన జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం మియాపూర్ డివిజన్ కృషి నగర్ కాలనీలో గల లోటస్ ఆస్పైర్ అపార్ట్మెంట్లో ఘనంగా నిర్వహించినారు. వారి ఆహ్వానం మేరకు ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ , శుభాకాంక్షలు తెలిపి వారు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగింది. తదనంతరం వారు ఏర్పాటుచేసిన విందును స్వీకరించడం జరిగింది . ఈ నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముద్దనుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్ , అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ ప్రభు ,అడపా అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, ఎన్. చంద్రశేఖర్,ఆమన్ శర్మ, పింటూ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# కుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి

పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసిన.

ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

కుడా చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి కి అభినందనల వెల్లువ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్‌గా గుండు సుదారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు.హనుమకొండలోని కుడా కార్యాలయంలో నిర్వహించిన పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఛాంబర్ లో అధికారికంగా కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి పదవీ బాధ్యతలు చేపట్టారు.వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్ పూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కుడా వైస్ చైర్మన్/ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ వెంకన్న, తదితరుల సమక్షంలో కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జి డబ్ల్యూ ఎం సీ కమిషనర్ లు పుష్పగుచ్చాలు, పూలమొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుండు సుదారాణి మాట్లాడుతూ బీసీ మహిళ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధినాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ పరిశీలకులు మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ధనసరి అనసూయ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మహమ్మద్ అయుబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలందరికీ, ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, వివిధ శాఖల అధికారులు, జి డబ్ల్యూ ఎం సి అడిషనల్ కమిషనర్ జోన, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, వింగ్ అధికారులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు



మొహమ్మద్ అయుబ్, నాయకులు నల్గొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, గుండేటి నరేంద్ర కుమార్, గుండు ఆశ్రిత విజయరాజ్, ముష్కమల్ల అరుణ సుధాకర్, బైరబోయిన ఉమా దామోదర్, పోశాల పద్మ స్వామి, గుండు చందన పూర్ణచందర్, పల్లం పద్మ రవి, ఓనీ భాస్కర్, ఆకుతోట శిరీష్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవిత కిషన్, మామిండ్ల రాజు, జన్ను శిదారాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్, తూర్పాటి సులోచన, ఎలుగం లీలావతి సత్యనారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారీ సమ్మారావు, వరంగల్ హనుమకొండ జిల్లాల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, ఉమ్మడి జిల్లా నాయకులు డాక్టర్ గడ్డం భాస్కర్, గడ్డం కేశవమూర్తి, వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు గోరంట్ల రాజు, కేదాసి వెంకన్న, నాయకులు డాక్టర్ వంగరి సూర్యనారాయణ, బేతి అశోక్ బాబు, యూత్ అధ్యక్షులు రాకేష్, నర్సంపేట పర్కాల భూపాలపల్లి తొర్రూరు ఇతర ప్రాంతాల పద్మశాలి సంఘం నాయకులు అన్ని డివిజన్ల పద్మశాలి సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అన్నమనేని జగన్మోహన్రావు, ఈగ వెంకటేశ్వర్లు, టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఛాంబర్ ప్రతినిధులు, వరంగల్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పడిశాల నాగరాజు, అధ్యక్షులు గుండు శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు, బట్టల వర్తక సంఘం అధ్యక్షులు గుండా నమ:శివాయ, సంఘం ప్రతినిధులు, వరంగల్ ఐరన్ అండ్ హార్డ్వేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతినిధులు, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులతో పాటు కూడా అధికారులు, సిబ్బంది పాల్గొని నూతనంగా కుడా చైర్‌పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి అభినందనలు తెలిపారు.

# ఉర్సు శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఘనంగా

గురుపూజోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ వెంకటేశ్వరా ఉన్నత పాఠశాల ఉర్సు వరంగల్ లో గురు పూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కర్యాక్రమం లో పాఠశాల పాలక వర్గ అద్యక్షులు మరుపల్ల రవి కార్యదర్శి ఎర కోటేశ్వర రావు పాల్గొని పాటశాల లోని ఉపాద్యాయ సిబ్బందిని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురు పూజోత్స్వం గా జరుపు కోవడం చాల సంతోషకరమని అన్ని వృత్తు ల లో కెల్లా గౌరవ ప్రదమైన ఉపాద్యాయ వృత్తి లో కొనసాగడం ఒక అదృష్టం గా భావించాలని ఈ నాటి భాలలను ఉత్తమ మైన పౌరులుగా తీర్చి దిద్దే గురుతరమైన భాద్యత ఉపాద్యాయుల పైన ఉందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఉపాద్యాయుడు కృషి చేయాలనీ మరుపల్ల రవి కోరారు . ఈ కార్యక్రమం లో ప్రధానోపద్యయులు చిట్యాల సోమ శేకర్ పాలకవర్గ సభ్యులు అన్న నాగేశ్వర్ రావు ఉపాధ్యాయ ఉపాద్యఎతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకుంటే తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 తారీకు రోజున ఖిలా వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టుతా మని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారు ల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున ఉర్సులో జరిగిన సమావేశానికి మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా అర్హులైన ఉద్యమకారులకు 250 గజముల ఇంటి స్థలము ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్ ఉచిత వైద్య సౌకర్యములు కల్పిస్తామని పేర్కొని నేటికీ 1000 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిలో కొంతమంది జైలు జీవనం కేసులపాలై కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థిక స్తోమత లేక నేడు దుర్భర జీవనము కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు ఎన్నికల ముందు ఉద్యమకారు లకు లేనిపోని ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించినారన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా కొంత మంది ఉద్యమకారులపై కేసులు నడుస్తున్నాయని వారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రభుత్వం వెంటనే బే షరతుగా కేసులు ఎ త్తివేయాలని కన్వీనర్ మరుపల్ల రవి ప్రభుత్వంను డిమాండ్ చేశారు ఇట్టి సమావేశంలో ఉద్యమకారులు నాగవెల్లి సాంబయ్య మేకల ఎల్లయ్య అంకం దేవానంద్ కెంచ ఆనంద్ శంకేసి లింగమూర్తి బొద్దుల కుమార్ స్వామి బితవటం కనకరాజు కోడూరు నరేష్ మోక్ష సోమ మధుకర్ మాడిశెట్టి రాజ్ కుమార్ వేల్పుల కుమార్ స్వామి ఆవునూరు లక్ష్మి మునిపల్లి జమున కొడిపాక రమాదేవి చిదురాల సుజాత పల్లకొండ యాక లక్ష్మి సోమ ఉపేంద్ర కొండపాక లక్ష్మి తదితరులు ఉన్నారు.



# పోలీస్, ప్రజల బాగస్వామ్యం తో సంఘమిత్ర కార్యక్రమం

వరంగల్ జిల్లాలో ఘనంగా ప్రారంభం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం సంఘమిత్ర కార్యక్రమం లో భాగంగా మొదటగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వయం సహాయ గ్రూపులకు చెందిన మహిళా సంఘాలు ) గ్రామ దీపికలు (ఐూూ), మెప్మా భాగస్వామ్యంతో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీసు శాఖ మరియు ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.వరంగల్ లో"సంఘమిత్ర" కార్యక్రమం ద్వారా డ్రగ్స్ అంశంపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాము. ూ౧+, ఐూూ సంఘాల్లోని ప్రతి సభ్యురాలు ఈ కార్యక్రమంలో భాగస్వామిగా నిలిచి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతి అంశంపై అవగాహన సందేశాన్ని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాము. పోలీసులు--ప్రజల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, వరంగల్ జిల్లాను మరింత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో సంఘమిత్ర ఒక బలమైన వారధిగా నిలవాలి.ూ౧+, వాలంటీర్స్, మెప్మా సభ్యుల ద్వారా 1.17 లక్షల మంది సభ్యులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువత, మహిళలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు "సంఘమిత్ర" కార్యక్రమాన్ని శనివారం హన్మకొండ లోని కాళోజి కళా క్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ూ౧+ గ్రూపులు 1,000 మెప్మా సభ్యుల ద్వారా 1.17 లక్షల మంది సభ్యులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పిస్తూ, వారి ద్వారా జిల్లాలోని ప్రతి కుటుంబానికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం."జనగామ జిల్లాలో మొదటిసారిగా 'సంఘమిత్ర' కార్యక్రమం నిర్వహించండింది. నేడు వరంగల్ జిల్లాలో నిర్వహించడంతో పాటు మరికొద్ది రోజుల్లో హన్మకొండ జిల్లాలో సైతం మత్తు పదార్థాలు వ్యతిరేకంగా విస్తృతంగా సంఘ మిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ూ౧+, వాలంటీర్స్, మెప్మా గ్రూపు సభ్యులు తలచుకుంటే గంజాయి నిర్మూలన సాధ్యమవుతుంది. ప్రతి గ్రామంలో, ప్రతి కుటుంబంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించడంలో మహిళా సంఘాల సభ్యులు కీలక పాత్ర పోషించాలి.ప్రతి తల్లి తన బిడ్డ భవిష్యత్తు గురించి ఆలోచించి, తన బిడ్డ డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చూడాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారితో మాట్లాడాలి. ప్రతి తల్లి బాధ్యత తీసుకుంటే గంజాయి, డ్రగ్స్ నిర్మూలన తప్పకుండా సాధ్యమవుతుంది.డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసిన వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలి. ఎలాంటి భయం లేకుండా సమాచారాన్ని పోలీసులకు అందించండి. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాం. విలువైన సమాచారం అందించిన వారికి తగిన రివార్డు కూడా అందజేస్తాం.ప్రతి గ్రామ సమైక్య సభ్యురాలు ఒక 'సంఘమిత్ర'లిగా పనిచేసి, తన పరిధిలోని ప్రతి కుటుంబానికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చేరవేయాలి. మీ ద్వారా 1.17 లక్షల మంది సభ్యులకు, వారి ద్వారా ప్రతి కుటుంబానికి ఈ సందేశం చేరాలి.డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తిని దూరం చేయకుండా, వారికి కౌన్సెలింగ్, వైద్య సహాయం కుటుంబ సహకారం అందేలా చూడాలి. సరైన సమయంలో సహాయం అందిస్తే వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చు.మన యువతను కాపాడుకోవడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలి. డ్రగ్స్‌కు చీూ చెప్పండి -- జీవితానికి ుూ చెప్పండి.డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా, ప్రతి కుటుంబానికి డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాన్ని చేరవేయాలనే ఉద్దేశంతోనే 'సంఘమిత్ర' కార్యక్రమాన్ని ప్రారంభించాం. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములై పోలీస్ శాఖకు సహకరించాలి".వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఐఏఎస్ మాట్లాడుతూ"డ్రగ్స్ సమస్య కేవలం పోలీస్ శాఖకు సంబంధించిన అంశం కాదు. ఇది మొత్తం సమాజానికి సంబంధించిన సమస్య. అందరం కలిసికట్టుగా దీనిని ఎదుర్కోవాలి యువతను సన్మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రులు, కుటుంబాలు, విద్యాసంస్థలు గ్రామ సమైక్య సంఘాలు కీలక పాత్ర పోషించాలి.ప్రతి కుటుంబంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి. యువతను మంచి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలిఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ:"సంఘమిత్ర కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ూ౧+





సభ్యుడు తన గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పిస్తూ ఒక సైనికుడిగా పనిచేయాలి.ప్రతి కుటుంబంతో మాట్లాడి డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే ప్రమాదాలను వివరించాలి. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వారికి సరైన మార్గదర్శనం చేయాలి.డ్రగ్స్ విక్రయం, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ప్రజల సహకారంతో డ్రగ్స్ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు" డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడిన వ్యక్తి సందేశంకార్యక్రమంలో గతంలో డ్రగ్స్‌కు బానిసై, అనంతరం వాటిని పూర్తిగా వదిలి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చిన వ్యక్తి తన అనుభవాలను పంచుకున్నారు."డ్రగ్స్ నాకు కొన్ని గంటల మత్తును ఇచ్చాయి... కానీ నా కుటుంబానికి ఎన్నో రోజుల కన్నీళ్లను ఇచ్చాయి. ఏ యువకుడూ నా పరిస్థితికి రావద్దు. డ్రగ్స్‌ను ఒక్కసారి కూడా ప్రయత్నించవద్దు" డ్రగ్స్ అవేర్‌నెస్ స్కిట్ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థినులు ప్రత్యేకంగా డ్రగ్స్ అవేర్‌నెస్ స్కిట్ ప్రదర్శించారు. యువత, కుటుంబాలు డ్రగ్స్ కారణంగా ఎదుర్కొనే సమస్యలను ప్రదర్శన ద్వారా వివరించారు.ప్రత్యేక వీడియోల ద్వారా అవగాహన:కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రసంగాల వీడియోలు, గౌరవ ఙ+ూ గారి సందేశాల వీడియోలు, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో (౧+ చీూది) డైరెక్టర్ గారి అవగాహన వీడియోలు మరియు ఇతర ప్రముఖుల డ్రగ్స్ వ్యతిరేక సందేశాల వీడియోలను ప్రదర్శించారు. వీటి ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం మరియు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి బాధ్యతపై అవగాహన కలిపించాము. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్, ఐ.ఏ.ఎస్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పిడి డిఆర్డీఓ నాగ పద్మజ, జిల్లా వైద్యాధికారి రాజిరెడ్డి, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, గీసుగొండ ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్, సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్, జిల్లా సమైక్య సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రజిత, టిఎల్ ఎఫ్ అధ్యక్షురాలు పద్మ తో పాటు వెయ్యి కి పై వివిధ మహిళ సంఘాల సభ్యులు ూ× లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు."ప్రతి తల్లి చైతన్యవంతమైతే -- ప్రతి కుటుంబం సురక్షితం.""ప్రతి కుటుంబం చైతన్యవంతమైతే -- డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమే."అనే సందేశంతో సంఘమిత్ర కార్యక్రమాన్ని వరంగల్ లో ఘనంగా ప్రారంభించాము.

ఎన్. శ్వేత, ఐపిఎస్

వరంగల్ పోలీస్ కమిషనర్

# ఉపాధ్యాయులే భావితరాలకు బాటసారులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త. సెప్టెంబర్: 05




ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదని, విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి అని కర్నే రవి అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, సమాజం పట్ల సేవాభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు."తల్లిదండ్రులు పిల్లలకు జీవితాన్ని అందిస్తే.. ఉపాధ్యాయులు ఆ జీవితానికి సరైన మార్గాన్ని చూపిస్తారు" అని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు.ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేయగలడని, ఉపాధ్యాయుల సేవలకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని కర్నే రవి అన్నారు.సెప్టెంబర్ 5 కేవలం ఒక వేడుక రోజు మాత్రమే కాదని, ఉపాధ్యాయుల జ్ఞానం, త్యాగం, సేవ, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపే ప్రత్యేకమైన రోజని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# దేశవ్యాప్త సమగ్ర కులగణన చేయాలి

**తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5:**

దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా ఎస్‌సి, ఎస్‌టిల మాదిరిగా బిసిలకు క్యాస్ట్, సబ్ క్యాస్ట్ కాలమ్ పెట్టాలని పేర్కొన్నారు. బిసిల గణన లేకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. అంతేగాకుండా సబ్ క్యాస్ కాలమ్ లేకపోవడంతో బిసిల్లోని ఉప కులాల జనాభా తెలియడం లేదన్నారు. దీని వల్ల ఏ కులం ఎంత జనాభా అన్నది అర్థంగాకుండా పోతోందన్నారు. అందుకే బిసిల్లోని ఉప కులాల కాలమ్ పెట్టి జనగణన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని,8, 9 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొత్తా వినయ్‌బాబు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మీ, నాయుకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, రావుస్వామి, రాజేష్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటం చేస్తుంటే

**కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం తగదు**

**ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించండి**

**కెసిఆర్ 10 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందించారు**

**నవాబు పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం:**

నవాబుపేట మండలం బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో. ప్రతి ప్రెసిడెంట్ శాంత్ కుమార్ మాట్లాడుతూ.ప్రజల తరపున సమస్యలపై పోరాటం చేస్తుంటే విమర్శలు చేయడం సరికాదని, దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు శాంతికుమార్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలైన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసనలు చేపడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల మధ్యే ఎవరు అధ్యక్షుడో స్పష్టత లేకపోవడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు.ప్రస్తుతం రైతులు యూరియా, ఇతర ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శాంతికుమార్ అన్నారు. గతంలో రైతులకు అవసరమైన ఎరువులు సులభంగా అందేవని, ప్రస్తుతం యాప్ విధానం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అవసరమైనంత యూరియాను సకాలంలో అందించడంతో పాటు ఎరువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందించే పథకాన్ని అమలు చేయాలని, పిల్లలు పుట్టిన అనంతరం అందాల్సిన ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై బురదజల్లడం మానుకుని, ప్రజలకు మంచి చేసే అవకాశాన్ని కాంగ్రెస్ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని శాంతికుమార్ సూచించారు. దమ్ము ధైర్యం ఉంటే ముందుగా రైతులకు యూరియా, ఎరువులను సకాలంలో అందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో, ఎస్సి సెల్ అధ్యక్షులు కావలి రాజు,వికారాబాద్ జిల్లా ఉపసర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు అంజీయాదవ్,మండల కార్యదర్శి ముకుంద రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ తలారి శేఖర్, గోవర్ధన్,మాణిక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# విద్యతో పాటు నైతిక విలువలు ఎంపొందింప చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**మార్కుల కంటే సంస్కారమే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది**

**ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను శాశ్వతంగా మార్చగలరు**

**131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5:**

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. “ఉపాధ్యాయులు పిల్లల జీవితాలను శాశ్వతంగా మార్చగలరని, మనం ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా మన గురువుల పట్ల ఉండే గౌరవం ఎప్పటికీ అలాగే ఉంటుంది” అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలామంది మొదటి తరం విద్యార్థులేనని, అలాంటి పిల్లలకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రను కూడా పోషించాలని సూచించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక, విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. “వివేకం లేని విద్య శూన్యం. మార్కుల కంటే సంస్కారం ముఖ్యమని, పెద్దలను గౌరవించడం, సత్యం కోసం నిలబడటం, నైతిక విలువలను పాటించడం వంటి విలువలను విద్యార్థులకు బోధించాలి” అని కలెక్టర్ పేర్కొన్నారు. తన విద్యాభ్యాసంలో ఉపాధ్యాయుల పాత్రను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తనకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోధించిన టీచర్ తనకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా విద్యాబోధన చేయడంతో పాటు, ఆ సమయంలో వారు అందించిన ప్రోత్సాహం, మద్దతు తనను ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు దోహదపడిందని భావోద్వేగంతో తెలిపారు. సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, గతంలో ఉపాధ్యాయులు ఏదైనా మందలించినా అది తమ మంచికేనని విద్యార్థులు, తల్లిదండ్రులు భావించేవారని కలెక్టర్ అన్నారు. ఇంట్లో కూడా ఉపాధ్యాయులను దేవుని రూపంగా గౌరవించేవారని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. “ఇల్లు మొదటి పాఠశాల అని, ఇల్లు, పాఠశాలలోని వాతావరణమే పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది” అని తెలిపారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయుని పట్ల తనకున్న గౌరవం కారణంగా తనకు అంతగా ఇష్టం లేని సోషల్ సబ్జెక్టు తర్వాత తనకు ఇష్టమైన సబ్జెక్టుగా మారిందన్నారు. పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దే ప్రయత్నంలో ఎప్పుడూ ఆశను వదులుకోకూడదని, ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడూ ఉత్తముడేనని, అయితే ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయు లుగా గుర్తింపు పొందిన వారికి లభించిన గౌరవం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. కోవిడ్ అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగినప్పటికీ, 90 కి పైగా ప్రైవేట్ పాఠశాలలు ముందుకు వచ్చి బెస్ట్ అవైలబుల్ స్కూల్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు సహకరించాయని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఇంచార్జీ జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. ఎఫ్ఆర్ఎస్ అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, పదవ తరగతి ఫలితాలు కూడా మెరుగ్గా వచ్చాయని తెలిపారు. విద్యా ప్రమాణాల్లో జిల్లా మంచి పనితీరు కనబరుస్తోందని, ఈ ఏడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం

**శ్రీరావుమూర్తికి**

**భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక నగదు పురస్కారం**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5:**

ఖమ్మంలోని వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు పురస్కారాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు శనివరం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల విజేతలకు బహువుతుల పురస్కారాలను అందచేయునున్నట్లు తెలిపారు. ఖమ్మంలోని ప్రముఖ రచయిత, బహుముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరావుమూర్తికి ‘భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని అందచేస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది వేల నగదుతో పాటు మెమెంటో బహుకరిస్తున్నట్లు తెలిపారు. అక్షరాల తోవ నిర్వహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి, రచయిత, విపుర్శకులు ప్రసేన్, కాళోజీ అవార్డుగ్రహీత సీతారాం, ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, ప్రముఖ సాహితీవేత్త కొండపల్లి నిహారిణి, ప్రముఖ సామాజికవేత్త పారుపల్లి ఝాన్సీ, ప్రముఖ సాహితీవేత్త బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ బాలసాహితీవేత్త మధుసూదన్‌రాజు, మహిళా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయులక్ష్మీ, మహిళా చైతన్య ప్రతినిధి సుమతి, ప్రముఖ సాహితీవేత్త దాసోజు పద్మావతి, కథల పోటీ న్యాయునిర్ణేత శ్రీకంఠస్ఫూర్తి, కవితల పోటీ న్యాయ నిర్ణేత టి.శ్రీరంగస్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులు హాజరై వార్షికోత్సవ మహోత్సవాన్ని జయుప్రదం చేయాలని కోరారు.

# ఏనుగల్లు గ్రామంలో తొర్రి లక్ష్మణ్, యాదవ సంఘం ఆధ్వర్యంలో

**వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏనుగల్లు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గాలి జంగల్ , పెండ్లి ఐలయ్య , జంగిల్ మల్లయ్య , ఏనుగల్లు ఉపసర్పంచ్ కానిగంటి విజయకుమార్ , కాంటెస్ట్ సర్పంచ్ శీలం నాగరాజు , మూడో వార్డు సభ్యుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్ , వక్కల రాజు యాదవ్ , మాజీ ఉపసర్పంచ్ పెండ్లి రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు రూ.1,516 నగదు బహుమతి అందజేసి అభినందించారు.ఈ వేడుకల్లో సట్ల హర్షిత్, గూడ అజిత్ వర్మ, శుభరాత్రి, అర్జున్ తదితర యువకులు విశేషంగా పాల్గొని కార్యక్రమ నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు.అనంతరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందుతూ, వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు.విజయవంతంగా నిర్వహించిన తొర్రి లక్ష్మణ్ యాదవ్ ను, సంఘాన్ని అభినందించారు.



# గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

**ఖిలావరంగల్ తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉర్సు, కరీమాబాద్ గౌడ కులం 102 చిరుకదారులకు సంబంధించిన ఒక ఎకరం ఆరు గుంటల భూమిని కొప్పుల మల్లేశం, వారి కుటుంబ సభ్యులు మాదేనంటూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారు. ఉర్సు రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 310, 332,333,334 మరియు 309లలో ఒక ఎకరం ఆరుగుంటల భూమిని ఉర్సు గ్రామం ఐదుగురు గౌడ కులం పెద్ద మనుషుల పేరుతో 1994 రిజిస్ట్రేషన్ జరిగింది. ఇట్టి భూమిని కొప్పుల మల్లేశం,కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రెవెన్యూ రికార్డులో చేర్చుకున్నారు. భూమి మాదేనంటూ గౌడ కులస్తులకు అన్యాయం చేశారని గౌడ కులం అధ్యక్షుడు బత్తిని అఖిల్ గౌడ్, సొసైటీ ఛైర్మన్ మండా వెంకన్న గౌడ్ ఆరోపించారు. ఇట్టి భూముల సర్వే చేసి, హద్దులు ఖరారు చేయాలి. సుమారు 300 మంది గౌడ కులస్తులకు న్యాయం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. అనంతరం ఖిలావరంగల్ తహసీల్దారు ఎండీ.ఇక్బాల్ కు గౌడ కులస్తులు వినతి పత్రాలు సమర్పించారు. గౌడ కులస్తులకు న్యాయం చేయాలని విన్నవించారు. వారం రోజులలో సర్వే చేయిస్తామని, భూమి హద్దులు ఖరారు చేస్తామని తహసీల్దారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కులం పెద్దలు మదూరి సుధాకర్, నాగపూరి రాజు, నాగేశ్వర్, కుమారస్వామి, రాకేష్, పల్లె రవి, సోమయ్య, గట్టు రమేష్, బుర్ర ప్రవీణ్, బత్తిని రమేష్, నవీన్, పెద్ద నర్సయ్య, లింగమూర్తి, బొమ్మగాని కుమారస్వామి, వెంకట స్వామి, దయాకర్, పోశాల మల్లేశం, గట్టు పెద్ద రమేష్, వేంకటేశ్వర్లు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడే సమాజానికి మార్గదర్శి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5 :**

ఉపాధ్యాయుడే సమాజానికి మార్గదర్శి అని, తరగతి గది నుంచే భారత భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని వక్తలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ భవన్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడారు. గురువు స్థానం ఎప్పటికీ మారదని, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు ఉపాధ్యాయులంతా సమిష్టిగా కృషి చేయాలని, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు టీ. జనార్దన్, కాజా మొయినుద్దీన్, జానయ్య, సీతారామయ్య, శ్రీనివాసరావు, రమణ యాదవ్‌తో పాటు నగర శాఖ నాయకులు ఆదినారాయణ, చావగాని బాబు, సత్యనారాయణ, రాధాకృష్ణ, దొడ్డ రమేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. 100 మందికి పైగా రిటైర్డ్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.



# దోమకొండ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

**నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి**

**పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**గణేష్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర దోమకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతిరోజూ అధికారులకు తెలియజేస్తున్న సూచనలు, అంశాలు సిబ్బందికి చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా సిబ్బందిని ప్రశ్నించి వారి అవగాహనను తెలుసుకున్నారు. ప్రజలతో వ్యవహరించే విధానం, ఫిర్యాదులపై స్పందన, నేర నియంత్రణ చర్యలు, స్టేషన్‌లో విధుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ తెలియజేసిన ప్రతి సూచనను సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను పూర్తిగా విని, సత్వర స్పందన అందిస్తూ చట్టపరమైన పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకని పెంపొందించాలని తెలిపారు.

దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరుతో పాటు పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసులు, వారెంట్ల అమలు, బీట్ వ్యవస్థ తదితర అంశాలపై ఎస్పీ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో పాటు సాంకేతిక ఆధారాల సేకరణ, సాక్ష్యాల పరిరక్షణ, సాక్షుల వివరాల నమోదు వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు బాధితుల సమస్యలను సున్నితంగా పరిష్కరించాలని, మహిళలు, బాలలపై నేరాల విషయంలో చట్టా ప్రకారం నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ఎస్పీ ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పెట్రోలింగ్, బీట్ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయాలని, రాత్రి వేళల్లో గస్తీని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్‌తో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, మహిళలు మరియు బాలల భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే గణేష్ పండుగను పురస్కరించుకుని ముందస్తు ప్రణాళిక







రూపొందించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో ప్రజలు సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించి శాఖా నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, భిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, దోమకొండ ఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిరాణా దుకాణంలో రాత్రివేళ చోరీ.. మహిళా నిందితురాలు అరెస్ట్

**చోరీ సొత్తు స్వాధీనం -- కేసును ఛేదించిన సదాశివనగర్ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్రియాల్ గ్రామంలో కిరాణా దుకాణంలో రాత్రివేళ జరిగిన చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కేసులో ఒక మహిళా నిందితురాలిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుదారుడు కుప్రియాల్ గ్రామానికి చెందిన చౌకి రామచంద్రం (63), తన కిరాణా దుకాణానికి తేదీ. 31.08.2026న సాయంత్రం తాళం వేసి కుటుంబ కార్యక్రమం నిమిత్తం బయటకు వెళ్లారు. 03.09.2026న ఉదయం దుకాణానికి తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండటంతో పాటు దుకాణంలోని సరుకులు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు సాంకేతిక, స్థానిక సమాచారాన్ని సమన్వయం చేసుకుని దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో 05.09.2026న కుప్రియాల్ గ్రామానికి చెందిన సమాల గంగామణి ఏ మానెవ్వ (42) అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఆమె కిరాణా దుకాణం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి చక్కెర, సబ్బులు, డిటర్జెంట్లు, కొబ్బరి నూనె, కాల్గేట్, ఇతర కిరాణా సామగ్రి, నగదును చోరీ చేసినట్లు వెల్లడించింది. ఆమె చూపిన ప్రదేశం నుంచి చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు రూ. 1,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తులో 05 కిలోల చక్కెర, వివిధ రకాల సబ్బులు, సంతూర్ సబ్బులు, డిటర్జెంట్లు, పారాచూట్ కొబ్బరి నూనె, కాల్గేట్, మైక్రాన్ సబ్బులు, సాఫ్ట్ టచ్ వాష్ తదితర కిరాణా సామగ్రి ఉన్నాయి. నిందితురాలిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం కామారెడ్డి గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఓ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఇట్టి కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితురాలిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు పోలీస్ సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎస్పీ గారు అభినందించారు. సదాశివనగర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి: దుకాణాలు, ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# బోర్ మోటార్ కేబుల్ వైర్ల దొంగతనం కేసును ఛేదించిన భిక్నూర్ పోలీసులు

**నలుగురు నిందితులు అరెస్ట్**

సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేబుల్ దొంగల ముఠా అరెస్ట్ వివరాలు వెల్లడించిన భిక్నూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఫిర్యాదుదారుడు జీడి భీమయ్య, తండ్రి: ఎల్లయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, నివాసం: అంతంపల్లి గ్రామం. ఫిర్యాదుదారుడికి అంతంపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉంది. తన పొలంలోని గదిలో బోర్ మోటార్ స్టార్టర్ బాక్స్‌ను ఉంచి, ప్రతిరోజూ పొలానికి వెళ్లి పరిశీలించేవాడుఈ క్రమంలో తేదీ. 03-09-2026 సాయంత్రం సుమారు 05:30 గంటలకు బోర్ మోటార్ స్టార్టర్ బాక్స్‌ను పరిశీలించి, గదికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు 04-09-2026 ఉదయం సుమారు 06:00 గంటలకు పొలానికి వెళ్లి చూడగా, గది తాళం పగులగొట్టి ఉండటంతో పాటు స్టార్టర్ బాక్స్‌కు సంబంధించిన కేబుల్ వైర్ మరియు బోర్ మోటార్‌కు సంబంధించిన కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించినట్లు గుర్తించాడు. అదేవిధంగా పరిసర పొలాల్లోని బోర్ మోటార్ల కేబుల్ వైర్లను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించి, భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, భిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, భిక్నూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం మరియు ఇతర ఆధారాలను విశ్లేషించిన పోలీసులు బోర్ మోటార్ కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించారు. నిందితులు పరస్పరం పరిచయమై, వ్యవసాయ పొలాల్లోని బోర్ మోటార్ కేబుల్ వైర్లను రాత్రి సమయంలో దొంగిలించి, వాటిని పెట్రోల్‌తో కాల్చి రాగి తీగలను వేరు చేసి స్క్రాప్ షాపుల్లో విక్రయించి డబ్బు సంపాదించాలని పథకం రూపొందించుకున్నట్లు విచారణలో వెల్లడైంది ఈ క్రమంలో ఉగ్రవాయి గ్రామం, బస్వాపూర్ గ్రామ శివారు మరియు అంతంపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో బోర్ మోటార్ కేబుల్ వైర్లను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల పాత్ర3 బిచగాని ఏ అండాసి శ్రీకాంత్ -- ఇనుప రాడ్‌తో పొలంలోని గదికి ఉన్న తాళాన్ని పగులగొట్టాడు.నా4 బంటు రామ్ చరణ్ -- స్టార్టర్ కేబుల్ మరియు బోర్ మోటార్ వద్ద ఉన్న కేబుల్ వైర్లను కట్టర్‌తో కట్ చేశాడు.నా1 బోరెడ్డి నరేందర్ రెడ్డి



మరియు నా4 బంటు రామ్ చరణ్ కలిసి పక్కనున్న బోర్ మోటార్ల కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించారు.నా2 మోహన్ -- దొంగిలించిన కేబుల్ వైర్లను పెట్రోల్‌తో కాల్చి, వాటిలోని రాగి తీగలను వేరు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల వివరాలు: బోరెడ్డి నరేందర్ రెడ్డి, మోహన్ ఏ బైరాం మోహన్ ఏ రాజ, బిచగాని ఏ అండాసి శ్రీకాంత్, బంటు రామ్ చరణ్ తేదీ. 05-09-2026న దొంగిలించిన కేబుల్ వైర్ల నుండి వేరు చేసిన రాగి తీగలను స్క్రాప్ షాపులో విక్రయించి, వచ్చిన డబ్బును నలుగురూ పంచుకున్నారు. అనంతరం భిక్నూర్ ప్రాంతంలో మరిన్ని బోర్ మోటార్ కేబుల్ వైర్లను దొంగిలించేందుకు నిందితులు వెళుతుండగా, భిక్నూర్ బస్టాండ్ వద్ద పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని జజూ కామారెడ్డి కానిస్టేబుళ్లు స్వామి, మైసయ్య, చేతన్, శ్రీకాంత్ మరియు భిక్నూర్ పోలీస్ కానిస్టేబుళ్లు సంగమేశ్వర్, సేవ్య, కిషన్, శ్రీకాంత్ కలిసి అప్రమత్తంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు. దొంగిలించిన కేబుల్ వైర్ల నుండి వేరు చేసిన రాగి తీగలు.కేబుల్ వైర్లు కట్ చేయడానికి ఉపయోగించిన కట్టంగది తాళం పగులగొట్టడానికి ఉపయోగించిన ఇనుప రాడ్, మొబైల్ ఫోన్, కేబుల్ వైర్లను కాల్చడానికి ఉపయోగించిన వస్తువునిందితులను అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకొని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వ్యవసాయ పొలాల్లోని బోర్ మోటార్లు, కేబుల్ వైర్లకు రైతులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని భిక్నూర్ పోలీసులు సూచించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన జజూ కామారెడ్డి మరియు భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్, భిక్నూర్ యస్ ఐ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల బోధనలే నిరంతర ప్రేరణ

**కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉపాధ్యాయుల బోధనలు తనకు నిరంతరం ప్రేరణను అందిస్తున్నాయని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

తన చిన్ననాటి విద్యాభ్యాసంలో బోధించిన ఉపాధ్యాయులను, వారు చూపిన అభిమానాన్ని ఇప్ప ఉమారాణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాలు తనకు కొత్త అయినప్పటికీ, నిరంతరం ఉత్సాహంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచించేందుకు ఆనాటి ఉపాధ్యాయుల బోధనలు, సూచనలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయుల సేవలను ఆమె కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లాలో చక్కగా పనిచేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీన ఉపాధ్యాయులకు జీతాలు అందేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలుఈ సందర్భంగా జిల్లాలో ఎంపికైన ముగ్గురు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ముగ్గురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 27 మంది స్కూల్ అసిస్టెంట్లు, 25 మంది ఎస్‌జీటీలు, ఒక మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు, ఒక కేజీబీవీ ప్రత్యేక అధికారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, వెంకట రమణ రావు, కృష్ణ చైతన్య, సుకన్య, సిద్ధరామిరెడ్డి, ఎంఈఓలు యూసెఫ్, విజయ్ కుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

**ఘనంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




స్టేషన్ ఘన్‌పూర్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో AISF -- IYC సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను AISF -- IYC నాయకులు ఘనంగా సన్మానించి, శాలువాలతో సత్కరించారు. సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ఖాళీ జనగామ జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్. కొజ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా, రామ్ చరణ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:**

**సెప్టెంబర్ 5**

మునగాల:రజకుల ఆరాధ్య దైవం సీతాలమ్మ సమేత మడేలేశ్వర స్వామి ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని చెరువుకట్ట మడేలేశ్వర స్వామి దేవాలయం నందు గ్రామ రజకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం ఉదయం దేవాలయం నందు గ్రామంలోని రజకులంతా తమ ఇంటి నుండి పవిత్ర గంగాజలాలు తీసుకువచ్చి స్వామి వారికి అభిషేకం నిర్వహించారు, అనంతరం గ్రామ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని ప్రతి రజక కుటుంబం నుండి ప్రత్యేక బోనాలను తీసుకొని గ్రామ ప్రధాన వీధుల గుండా దేవాలయం వరకు భారీ బోనాల ఊరేగింపు నిర్వహించి దేవాలయం నందు స్వామివారికి బోనాలు సమర్పించి



మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రజకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని 6వ వార్డు పరిధిలోని సరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శనివారం ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సొంతిల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో ఎల్లప్పుడూ సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నిట్టు గంగాధర్, నాయకులు రాకేష్ ,గోపి ,లింగం ,నాగరాజు, శ్రీనివాస్ ఇందిరమ్మ లబ్ధిదారులు మామిళ్ళ అనసూయ ముత్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రాధాన్యత ఇవ్వాలి

**అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలుప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత, మత సామరస్యం కాపాడేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి 24వ తేదీ వరకు, విగ్రహాల నిమజ్జనం సెప్టెంబర్ 24న నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును ముందుగానే గుర్తించి, ప్రమాదాలు జరగకుండా పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, మైక్ అనుమతులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతించిన సమయానికి మించి ధ్వని వ్యవస్థలను వినియోగించరాదని, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనా స్థలాల సమీపంలో అధిక శబ్దంతో మైక్‌లు వినియోగించకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రొఫెషనల్ ఈతగాళ్లు, పడవలు, రక్షణ జాకెట్లు అందుబాటులో ఉంచాలని, వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది, వాహనాలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనం రోజున శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిబంధనల మేరకు మద్యం విక్రయాలపై నిషేధాజ్ఞలు అమలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి మరియు పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఏవైనా అత్యవసర సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులు ఏర్పాటు చేసే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ




నర్సింహారెడ్డి, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ హిమబిందు, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టాల

**అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి: అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ా×=--2026) కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 262 పరిధిలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర ప్రక్రియలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. ఓటర్ల నుంచి అందే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (దీూాలు), వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోహిత్ రెడ్డిపై చిల్లర వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తాం

**- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు**

**తాండూరు, సెప్టెంబర్ 5 :**

మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిపై చిల్లర వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తాం అని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. శనివారం రోహిత్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు ఇర్షాద్, అనిల్, సురేష్ నాయక్ నాయకులు ఆసిఫ్, రుద్రు పాటిల్, సంతోష్ గౌడ్,,కరుణాకర్, ఇజాజ్ ,అనంతరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పైనే ఆరాటం చూపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. తాండూరు సమస్యలను గాలికొదిలేసి కొడంగల్ సేవలో తరిస్తున్నారని ఆరోపించారు. చార్ ఫీట్ నాయకుడు రోహిత్ రెడ్డి పై చిల్లర వాక్యలు చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. తాండూరులో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండి ప్రజలు అల్లాడుతుంటే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు భూకబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల అక్రమాల చిట్టా తమ వద్ద ఆధారాలతో సహా ఉందని, త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలోనే తాండూరు ప్రాంతంలో గంజాయి సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన స్థాయి కూడా లేని కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రోహిత్ రెడ్డిపై నోరుపారేసుకుంటే సహించేది లేదని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అక్రమాలు వదిలి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఎం అభివృద్ధి చేశారో దమ్ముంటే భద్రశ్వర కూడలిలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.




# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున , జిల్లా సైన్స్ అధికారి సిద్దిరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రోటరీ అవార్డు మరియు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సమాజంలో ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి కృషి అలాగే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వహిస్తున్నటువంటి శ్రద్ధ విద్యార్థులకు నేర్పిస్తున్నటువంటి క్రమశిక్షణ నైపుణ్యము జ్ఞనం అందించడంలో ఉపాధ్యాయులు ఎంతో కీలకపాత్ర వహించి సమాజానికి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఎలాంటి సందేహం లేదని ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి ఉపాధ్యాయుల సేవను గుర్తు చేయడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి బైరయ్య, ప్రోగ్రాం చైర్మన్ భాస్కర్, అలాగే రొటీరియన్స్ బాలకిషన్, లక్ష్మీ నర్సింలు, ధనుంజయ, డాక్టర్ విజయకుమార్, కాశీనాథం, నాగు బత్తిలి నాగభూషణం, వెంకటేశం, రోటరీ ప్రతినిధులందరూ కూడా చాలా పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి సభను చేసినారు వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేయడమైనది. రోటరీ క్లబ్ అవార్డులను రాబోయే సంవత్సరంలో ఇంకా ఘనంగా నిర్వహిస్తామని చెప్పి రోటరీ క్లబ్ అధ్యక్షుడు సబ్బని కృష్ణ హరి తెలియజేశారు.




# ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో కీలకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ, “విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది. మంచి ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులుగా నిలుస్తారు” అని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.
అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఐజూా మల్లికార్జున్, వీజూా యూసుఫ్,బలరామ్,శ్రీధర్,లింగం,వేణు శర్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.




# రొమ్ము క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

**మియాపూర్ నీలగిరి వార్త..**

రొమ్ము క్యాన్సర్‌పై మహిళలు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి అన్నారు. మియాపూర్ నడిగడ్డ తండాలో శనివారం రోజు గ్రాన్యువల్స్ , ఏఐజి మరియు యు సి బ్రెస్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ ఈ శిబిరంలో 100 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేశామని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తండా అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, ఉపాధ్యక్షులు నాయిని రత్న కుమార్,సుధాకర్ హరి నాయక్, మహిళా సంఘం నాయకులు చాంది బాయి, ఎన్,బుజ్జి బాయి, అన్న పూర్ణ సుజాత బుజ్జి బాయి, ఇంకా మహిళా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మందమర్రి కోర్టులో లోక్ అదాలత్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల పన్నెండోవ తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మందమర్రి కోర్ట్ జడ్జి నిరోష తెలిపారు. శనివారం పట్టణంలోని కోర్టు వేదికగా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి నిరోష మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు మరియు కోర్టు వరకు రాని వివాదాలను పరస్పర అంగీకారంతో సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో తమ వివాదాలను పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు. రాజీ కావడం వల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా సులభమైన పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు మందమర్రి కోర్టుకి రావలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ రమేష్, ఎస్సై నరేష్ సహా సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ అధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రేమ రాణిని ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులకు ఐ.డీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండ సతీష్, ఉపాధ్యక్షుడు రఘు, శ్రీనివాస్, నరేష్, రాజ్ కుమార్, శ్యామ్, చిరంజీవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# టీచర్స్ డే సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

టీచర్స్ డే సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌంట్ అబు నుండి విచ్చేసిన బీకే సుమంత్ భాయ్ పాల్గొని, రాజస్థాన్‌కు చెందిన ఆధ్యాత్మిక సంప్రదాయాలు, భగవద్గీత రహస్యాలు, రాజయోగ ధ్యానం విశిష్టతపై ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.గత 40 సంవత్సరాలుగా మెడిటేషన్ (రాజయోగ ధ్యానం) అభ్యాసం చేస్తున్న బీకే సుమంత్ భాయ్, భగవద్గీతలోని ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సులభంగా వివరించి, జీవితంలో ధ్యానం ద్వారా శాంతి, ఆనందం, ఏకాగ్రతనుపెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సేవలను అందిస్తున్న బీకే జయ దీదీ, బీకే సుమంత్ భాయ్, బీకే గంగ, బీకే సంతోషి, బీకే దీప, బీకే వనజ లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సమాజానికి జ్ఞానాన్ని అందించే మార్గదర్శకులని, ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా సమాజంలో విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు.




# మాజీ మంత్రి మాణిక్ రావు జయంతి వేడుకల్లో పైలట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 5 :**



మాజీ మంత్రివర్యులు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు మాణిక్ రావు జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. శనివారం తాండూరులోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాణిక్ రావు తాండూరు ప్రాంతానికి అందించిన సేవలను, తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను పైలట్ రోహిత్ రెడ్డి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్,సంతోష్ గౌడ్, ఆసిఫ్, కోట్రికే శ్రీకాంత్, కరుణాకర్, రజాక్, నాయకులు దత్తాత్రేయ, ఇబ్రహీం, వినోద్, తౌసీఫ్ తదితరులు ఉన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రైస్ మిల్లర్లపై కక్షపూరిత దాడులెందుకు..?**
**గడువు అక్టోబర్ 31వరకు ఉండగానే అరెస్టులా..!**
**విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు..**
**ఆకస్మిక తనిఖీలు.. అరెస్టులతో వ్యాపారస్తుల్లో భయాందోళన**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా రైస్‌మిల్ వ్యాపారులపై ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోందని కామారెడ్డి రైస్‌మిల్ యజమానుల సంఘం అధ్యక్షుడు పప్పుల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజిలెన్స్ దాడులు, ఆకస్మిక తనిఖీలు, అరెస్టులతో మిల్లర్లను భయాందోళనలకు గురిచేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం విధించిన గడువు ముగిసే వరకు మిల్లర్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైస్‌మిల్ యజమానుల సంఘం నాయకులు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.2022-23 యాసంగి టెండర్ ధాన్యానికి సంబంధించి జిల్లాలో రైస్‌మిల్ యజమానులు ప్రభుత్వానికి రూ.118 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికే రూ.80 కోట్లు చెల్లించారని అధ్యక్షుడు పప్పుల రాజేందర్ తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు అక్టోబర్ 31వరకు ఉందని, ఆలోగా మిగిలిన మొత్తాన్ని చెల్లించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత కూడా చెల్లింపులు జరగకపోతే ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులను రికవరీ చేసుకోవాల్సిన ప్రభుత్వం, మిల్లర్లను అరెస్టు చేసి జైలుకు పంపడం ఎంతవరకు సమంజసమని రాజేందర్ ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటికే నలుగురు వ్యాపారులను అరెస్టు చేసి జైలుకు పంపారని, ఈ విధానం సరైంది కాదన్నారు. వ్యాపారులను స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు.2025-26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రస్తుతం రైస్‌మిల్లుల్లో నిల్వ ఉందన్నారు. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 100 శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించిన తర్వాతే తదుపరి సీజన్ ధాన్యాన్ని మిల్లులకు కేటాయించాలని, అప్పటివరకు ప్రభుత్వం తన వద్దే ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని సూచించారు.పెనాల్టీ, వడ్డీ మాఫీ చేయాలి డిఫాల్ట్ రైస్‌మిల్లర్లపై ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మినహాయించాలని పప్పుల రాజేందర్ డిమాండ్ చేశారు. క్వింటాల్ ధాన్యానికి 67 కిలోల రా రైస్‌ను ప్రభుత్వానికి సరఫరా చేయడం సాధ్యం కాదని, ఈ అంశంపై ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలను పరిశీలించాలని కోరారు. కమిటీ నివేదిక ఆధారంగా నూతన పాలసీని తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత విధానం కొనసాగితే రాష్ట్రంలోని అనేక రైస్‌మిల్లులు మూతపడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని రైస్‌మిల్ యజమానులతో సమావేశం నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.'పోలీసులను పంపకండి.. మా గౌరవాన్ని కాపాడండి'కామారెడ్డి డివిజన్ రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమేష్ గుప్తా మాట్లాడుతూ.. రైస్‌మిల్ వ్యాపారంలో ఉన్న 98 శాతం మంది ప్రభుత్వాన్ని మోసం చేయాలనే ఉద్దేశంతో లేరని స్పష్టం చేశారు. గౌరవప్రదంగా సమాజంలో తలెత్తుకొని జీవించాలనే ఉద్దేశంతో వ్యాపారం చేస్తూ రైతులకు, ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు."పోలీసులను పంపకండి.. మా కుటుంబాలకు ఉన్న గౌరవాన్ని తీయకండి. ప్రభుత్వ అధికారులు ఎవరైనా ఫోన్ చేస్తే వారి కార్యాలయానికి వచ్చి మాట్లాడేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా బకాయిలు చెల్లిస్తాం. అప్పటివరకు వేధింపులు, ఆకస్మిక తనిఖీలు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిలిపివేయాలి" అని ఆయన కోరారు.మిల్లర్ల బకాయిలు వడ్డీతో సహా చెల్లించాలి జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలను కూడా వడ్డీ, పెనాల్టీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ రైస్‌మిల్లులను నడిపి ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రభుత్వానికి మిల్లర్లు సహకరించారని గుర్తు చేశారు.దోమకొండ డివిజన్ రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. బియ్యం గింజపై తెల్లటి మచ్చ వచ్చిన కారణంగా ఎఫ్‌సీఐ అధికారులు బియ్యాన్ని తీసుకోవడం లేదని, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని విలేకరుల సమావేశంలో చూపించారు. మిల్లుల్లో స్థలం లేకపోయినా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు ఆదేశించడంతో ఖాళీ ప్రదేశాల్లోనూ ధాన్యాన్ని దించుకొని ప్రభుత్వానికి సహకరించామని తెలిపారు.ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడితో పాటు పలువురు రైస్‌మిల్ యజమానులు మాట్లాడారు. సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైస్‌మిల్ యజమానులు హాజరయ్యారు.





# ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తాం - జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ అల్లావుద్దీన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన సంఘం సమావేశంలో లిస్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణవర్ధన్‌లి ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.నూతన కార్యవర్గంలో లిజిల్లా గౌరవ సలహాదారుగా గంగాధర్, జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ అల్లావుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా సాయిబాబులి ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా సుధీర్ కుమార్, నిర్మల, సంయుక్త కార్యదర్శిగా ఇటికల మహేష్, కోశాధికారిగా మహేందర్, మహిళా కార్యదర్శులుగా జననిరాణి, పద్మ ఎన్నికయ్యారు. అలాగే కార్యనిర్వహణ కార్యదర్శులుగా అంజయ్య, సంతోష్, జయవర్ధన్, మీడియా ఆర్గనైజర్ కార్యదర్శిగా అనిల్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా తిలోత్తమ, సందీప్, రాజు, లక్ష్మారెడ్డి, నర్సవ్వ, శివాజీ, కాశమని, మధుసూదన్, వినోద, సురేఖ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన లిరెండోసారి నూతన జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్‌లి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర యూనియన్ దృష్టికి తీసుకొని వెళ్లి, వాటి పరిష్కారానికి నాయకత్వంతో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించడంతో పాటు, ఆ సేవలను అందిస్తున్న ఉద్యోగుల సంక్షేమం, హక్కులు మరియు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయిబాబులి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా జిల్లా యూనియన్ తరఫున అండగా నిలిచి, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్ ఐ ఆర్ హియరింగ్స్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి

**అభ్యంతరాలు, క్లెయిమ్‌లను తగిన ధ్రువపత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలి: జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (జు=ూ)తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియ, ఇప్పటివరకు స్వీకరించిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి అభ్యంతరం, క్లెయిమ్‌ను తగిన ధ్రువపత్రాలతో పాటు ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత రికార్డులను కూడా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకోవాలని తెలిపారు.హియరింగ్స్ నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి కేసును నిబంధనల ప్రకారం, సమర్పించిన తగిన ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించి, అర్హతకు అనుగుణంగా సరైన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. హియరింగ్స్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి ఆర్డీవోలు, సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.